

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 19 ఏప్రిల్ 2025 పేజీలు 8


## తెలంగాణ రాష్ట్రంలో
# విప్లవాత్మకమైన మార్పు వచ్చింది

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే
- రేషన్ షాపుల దగ్గర పండుగ వాతావరణం





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో విప్లవాత్మకమైన మార్పు వచ్చిందని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని ఎదిర రైతు వేదిక దగ్గర వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటలను దళారులకు అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే తాము పండించిన ధాన్యం అమ్మాలని ఆయన సూచించారు. రైతులు పండించే సన్న వడ్లు కొనుగోలు చేసి, రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. అంతేకాకుండా మన పిల్లలు చదువుతున్న హాస్టల్ లో, గురుకుల పాఠశాలల్లో కూడా సన్న బియ్యం ద్వారా నే భోజనం అందిస్తున్నామన్నారు. సన్న బియ్యం పంపిణీ చేస్తున్నందుకు రేషన్ షాపుల దగ్గర పండుగ వాతావరణం నెలకొందన్నారు. గతంలో పది వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తే 20% కూడా ప్రజలు ఉపయోగించలేదన్నారు. ప్రజా ప్రభుత్వం ఇప్పుడు 13 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి, సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, 100% మంది లబ్ధిదారులు సన్న బియ్యాన్ని రేషన్ షాపుల్లో తీసుకొని తమ పిల్లలకు కమ్మని వంట చేసి పెడుతున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ కొరమోని వెంకటయ్య, ఐఎన్టీయుసి రాములు యాదవ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు హన్మంతు, శివశంకర్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అనుప ఆంజనేయులు, సిరిగిరి మురళీధర్, రాములు బచ్చన్న, చర్ల శ్రీనివాసులు, కోస్గి శివప్రసాద్, మలుగు ఆంజనేయులు , శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రకుంటపై అధికారుల చర్యలేవి..?

- నకిలీ పత్రాలు సృష్టించి ఎర్రకుంట స్వాహా చేస్తున్న వైనం..!
- కన్నెత్తి చూడని అధికారులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 99 లో దాదాపు 8 ఎకరాల్లో ఉన్న ఎర్రకుంట రోజురోజుకు కొందరు స్వాహా చేస్తున్న అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. సొమ్మొకడిది సోకొకడిది అన్న చందంగా ప్రభుత్వ స్థలాలను కొందరు ఇష్టానుసారంగా లే అవుట్లు చేసి నకిలీ పత్రాలు సృష్టించి అమాయక ప్రజలకు కట్టబెడుతున్నట్లు తెలిసింది, వాళ్లు చేసే మోసాలకు బలైపోయిన ఎంతో మంది అమాయక ప్రజలు ఎవరికి చెప్పాలో తెలియక నానా ఇబ్బందులు పడుతున్నట్లు వినికిడి, అధికారుల నిర్లక్ష్యంతోనే ఎర్రకుంట లేఅవుట్లు చేసి ఇండ్ల నిర్మాణం చేసే స్థాయికి వచ్చిందని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు, ప్రభుత్వ స్థలంలో దర్జాగా లేఅవుట్లు చేసి రోజుకో నకిలీ పత్రం సృష్టిస్తూ అందిన కాడికి దోచుకుంటున్న వారిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు దారితిస్తుందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు, ఎక్కడ ప్రభుత్వ స్థలం ఉన్న గద్దల్ల వాలిపోతూ రాత్రికి రాత్రి నకిలీ పత్రాలు సృష్టిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు, అధికారులు ప్రభుత్వ స్థలాలపై దృష్టి సారించకపోవడంతోనే ఈ అక్రమాలకు తెర లేపుతున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి, ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఎర్రకుంట పై ప్రత్యేక దృష్టి సారించి ఎర్రకుంటను పూర్తిస్థాయిలో సర్వే చేసి అక్రమాలను బయటకు తీయాలని ప్రజలు కోరుతున్నారు.

# మంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్ల పరిశీలన

## - శాసనసభ్యులు, జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్





**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శనివారం నిర్వహించే భూభారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు విచ్చేయుచున్న రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన సందర్భంగా స్థానిక శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ఏర్పాట్లను పరిశీలించారు. ధరూర్ తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభ ఏర్పాట్లను పరిశీలించి కలెక్టర్ మాట్లాడుతూ, సభకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను సజావుగా చేపట్టాలని, త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని అన్నారు. టెంటు, మైక్ ఏర్పాట్లతో పాటు మీడియా ప్రతినిధులకు ప్రత్యేకంగా గ్యాలరి ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా జనరేటర్ ఏర్పాటు చేయాలన్నారు. సభ వద్ద అంతరాయం కలగకుండా ప్రత్యేకంగా పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలన్నరు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లను విజయవంతంగా చేపట్టాలని సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్డీవో శ్రీనివాసరావు, తహసిల్దార్ భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

## - గుడ్ ఫ్రైడే ప్రాధాన్యతను వివరించిన క్రైస్తవ పెద్దలు



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లాకేంద్రంలోని సెంటినరీ ఎంబి చర్చ్‌లో శుక్రవారం భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు జరుపుకున్నారు. చర్చిలో ముందుగా పాటలను స్తుతించి ఆరాధించి దేవున్ని మహిమను వివరించారు. అనంతరం ప్రభువైన ఏసుక్రీస్తు సిలువ వేయబడ్డ సమయంలో పలికిన ఏడు మాటలను ఎంబి చర్చ్ పెద్దలు ఒక్కో మాట ఒక్కొక్కరు వివరించారు. మొదటి మాట గురించి హుల్దా శ్రవణ్ తెలిపారు తండ్రి వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుము. లూకా 23:34 అనే మాట గురించి వివరించారు.పవిత్ర బైబిల్ లోని లూకా 23:43 వాక్యాన్ని రెండవ మాట నేడు నీవు నాతో కూడా పరదైసులో ఉందని నిశ్చయంగా నీతో చెప్పుచున్నాను. అనే మాట గురించి బుచ్చయ్య వివరించారు.పవిత్ర బైబిల్‌లోని 19:26,27 వాక్యాన్ని మూడో మాట అమ్మ ఇదిగో నీ కుమారుడు యోహాను అనే సూక్తి గురించి విజయ్ కుమార్ వివరించారు. పవిత్ర బైబిల్ లోని మత్తయి 27: 46వాక్యాన్ని నాలుగవ మాట నా దేవా నా దేవా నన్ను ఎందుకు చేయి విడిచితివి. అనే మాట గురించి గురించి సంపత్ కుమార్ వివరించారు. పవిత్ర బైబిల్ లోని యోహాను 19:28వాక్యాన్ని ఐదవ మాట నేను దప్పి కనుచున్నాను.పాస్టర్ భాస్కర్ వివరించారు. ఎంబి చర్చి చైర్మన్ పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ అందరికీ శుభ శుక్రవారపు శుభాకాంక్షలు తెలిపారు. ఈప్రార్థనకు సుమారు300 మంది క్రైస్తవులు హాజరయ్యారు.

## నేడు కల్వకుర్తిలో 'రన్ ఫర్ జీసస్' కార్యక్రమం




**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలో శనివారం ప్రొటెస్టెంట్ సంఘాలని సమైక్యంగా కలిసి క్రీస్తు సిలువ వేయడం క్రీస్తు పునరుత్థానం వంటి అంశాల ప్రాధాన్యతను తెలియజేసేందుకు నిర్వహించే రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నేడు ఉదయం 8 గంటలకు ఎంబి చర్చ్ నుంచి కల్వకుర్తిలో పట్టణంలో నిర్వహిస్తున్నట్లు రన్ ఫర్ జీసస్ కోఆర్డినేటర్స్ తెలిపారు. గుడ్ ఫ్రైడే ఈస్టర్ సండే ల నడుమ ప్రభు క్రీస్తును సిలువ, పునరుత్థానం సందేశం వివరించడం కోసమే ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈ రన్ ను జెండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు.

## గద్వాల్ జిల్లాకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాక



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి ఉదయం 9.00 గంటలకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం - 2025 అవగాహన సదస్సులో పాల్గొనేందుకు విచ్చేయుచున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8:05 గంటలకు బేగంపేట, హైదరాబాద్ నుండి హెలికాప్టర్ లో బయలుదేరి 8:50 గంటలకు గద్వాల ఐడిఓసి పి జె పి క్యాంపు వద్దగల హెలిప్యాడ్ కు చేరుకుంటారని తెలిపారు. అధికారులతో కలిసిన అనంతరం రోడ్డు మార్గాన అక్కడి నుండి బయలుదేరి ఉదయం 9:15 గంటలకు ధరూర్ తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం ముగిసిన అనంతరం 11:00 గంటలకు బయలుదేరి నాగర్ కర్నూల్ జిల్లాకు వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు.

## అశోక్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన మక్తల్ మాజీ మార్కెట్ చైర్మన్ పి. నరసింహ గౌడ్



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గ ం ం ం వా ం ం అనారోగ్యంతో మృతి చెందిన అశోక్ కుమార్ గౌడ్ విషయం తెలుసుకున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కె .శ్రీనివాస్ గుప్తా, చందాపూర్ అశోక్ కుమార్ గౌడ్ , బిల్డర్ కావలి తాయప్ప, శుక్రవారం వారి నివాసం వద్ద మృతుడు అశోక్ కుమార్ గౌడ్ కుమారుడు సోమనాథ్ గౌడును కలిసి పరామర్శించి వారికి మనోధైర్యాన్ని ఇచ్చి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## జిల్లా వైద్య అధికారి అవినీతి అక్రమాలపై విచారణ జరపాలి

**- డిఎంఎచ్ఓపై హెల్త్ డైరెక్టర్,ప్రిన్సిపల్ సెక్రటరీకి పిర్యాదు చేస్తాం**

**- బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా వైద్య ఆరోగ్య అధికారి అవినీతి అక్రమాలపై తక్షణ మే విచారణ జరిపి సస్పెండ్ చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.శుక్రవారం పేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఒక అధికార పార్టీ ఎమ్మెల్యే అండదండలతోనే వైద్య అధికారిని విచ్చలవి డిగా అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ కింది స్థాయి ఉద్యోగులను వేధిస్తున్నదని ఆరోపించారు.ఎలాంటి నోటి ఫికేషన్ లేకుండానే అనేక మందికి ఫార్మసిస్టులుగా పోస్టింగులు ఇచ్చి ప్రభుత్వ సొమ్మును దోపిడీ చేస్తున్నదని మండిపడ్డారు.అక్రమ, అవినీ తి అధికారులకు అధికార పార్టీ నాయకులు అండగా ఉండడంసిగ్గుచేటన్నారు. జిల్లాలోని ఒక హెల్త్ సెంటర్లో ఉన్న ఫార్మసిస్టు తోటి ఉద్యోగినిని లైంగికంగా వేదిస్తే చర్యలు తీసుకోవాల్సింది పోయి బెదిరించి కేసును మూసివేసి,డబ్బులు వసూలు చేసిండని ఆరోపణలు వచ్చి నా జిల్లా ప్రభుత్వ యంత్రాం గం కనీసం దృష్టి పెట్టకుండా నిర్లక్ష్యం వహించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిం చారు.తక్షణమే డీఎంఎచ్ఓ పై జిల్లా కలెక్టర్ విచారణ జరపి సస్పెండ్ చేయకుంటే వైద్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు హెల్త్ డైరెక్టర్ కు పిర్యాదు చేస్తాన్నారు

## వేగవంతంగా నారాయణ పేట వయా వత్తుగుండ్ల మద్దూరు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్లా కేంద్రం నుండి వయ వత్తుగుండ్ల మీదుగా మద్దూరు వరకు దాదాపుగా 17 కిలోమీటర్ల డబుల్ రోడ్డు పనులు గత 8నెలల క్రితం ప్రారంభమై తక్కువ కాలంలో నేటి వరకు దాదాపుగా 60 శాతం బిటి రోడ్డు పనులు పూర్తి కావస్తున్నయి దీనితో ఆయా గ్రామాల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు మద్దూర్ నుండి వయా వత్తు గుండ్ల మీదుగా నారాయణ పేట వెళ్ళాలంటే 17 కిలోమీటర్లు కావడంతో ఈ రోడ్డు మార్గంలో వాహనాల రద్దీ పెరిగే అవకాశం ఉంది.

## జర్నలిస్ట్ మల్లికార్జున్ నాయక్‌కు గౌరవ డాక్టరేట్




**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** కొల్లూరు,సత్రోనిపల్లి తండాకు చెందిన జర్నలిస్ట్ విస్లావత్ మల్లికార్జున్ నాయక్ కు ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు.ఈ సందర్భంగా జర్నలిస్ట్ మల్లికార్జున్ మాట్లాడుతూ జర్నలిజం పట్ల నిబద్ధత విలువలతో కూడిన సమాజానికి ఉపయోగపడే విధంగా,ప్రజలను మేలుకొలుపుతూ ప్రజలకు ఉపయోగపడే సమాచారాన్ని అనునిత్యం అందించినందుకు, కరోనా కష్టకాల సమయంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టినందుకు, యువతకు మార్గ నిర్దేశం చేసినందుకు గుర్తింపుగా,ఈ గౌరవ డాక్టరేట్ అవార్డు దక్కిందన్నారు.ఈ గౌరవ డాక్టర్ వచ్చిన సందర్భంగా సమాజం పట్ల తన బాధ్యత మరింత పెంచిందని,ఈ గౌరవ డాక్టరేట్ వచ్చినందుకు ఒక జర్నలిస్టుగా గర్వంగా ఉందని,ఈ అవార్డు తెలంగాణలో ఉన్న జర్నలిస్టుల అందరికి దక్కిన గౌరవంగా భావిస్తున్నానని ఆయన అన్నారు.

## వివాహ శుభకార్యాల్లో పాల్గొన్న ఎన్‌హెచ్‌పిఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



**గద్వాల మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని గద్వాల, గోనుపాడు, మేకలసోంపల్లి, సద్దనోనిపల్లి, ఎల్లందొడ్డి, ఇందువాసి గ్రామాలలో పలు వివాహ శుభకార్యాలకు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు శ్రీనివాస్ యాదవ్, రంగస్వామి,వెంకటేష్, రాముడు, కార్తీక్, భూపతి నాయుడు, సర్వేష్, నాగేష్ పాల్గొన్నారు.

## బైకును ఢీకొన్న ఆర్టీసీ బస్సు



**కృష్ణ మేజర్ న్యూస్ :** బైకును ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు ఘటన శుక్రవారం మండలంలోని 167 జాతీయ రహదారి సరిహద్దు చెక్ పోస్ట్ హెచ్ పీ పెట్రోల్ బంక్ సమీపంలో చోటు చేసుకుంది. ఎస్ఐ నవీద్ తెలిపిన వివరాల ప్రకారం పెగడబండ గ్రామానికి చెందిన అంజప్ప (38) కర్ణాటకలోని శక్తి నగర్ లో పని ముగించుకుని తిరిగి బైక్ పై తన గ్రామానికి వస్తుండగా హైదరాబాద్ నుండి రాయచూర్ వెళ్తున్న టిఎస్ ఆర్టిసి బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా అతివేగంతో అంజప్ప బైక్ ను ఢీ కొట్టడంతో తలకు రక్తస్రావంతో తీవ్ర గాయాలు కావడంతో రాయచూర్ రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ 12 గంటల 10 నిమిషాలకు అంజప్ప మృతి చెందినట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతిడి భార్య శంకరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై నవీద్ తెలిపారు.

## మేఘన్న అభయస్తం భరోసా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో మారెమ్మ కుంట 15 వ వార్డులో బల్మూర్ శారద కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వనపర్తి పట్టణంలో మారెమ్మ కుంట 15 వ వార్డుకు చెందిన బల్మూర్ శారద ఈరోజు మరణించడం జరిగింది స్థానిక నాయకులు రఘు యాదవ్ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది కిరణ్ రాజశేఖర్ సాగర్ భాను అందరు కలిసి మరణించిన బల్మూర్ శారద మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.

## మిత్రునికి కుటుంబానికి ఆర్థిక చేయూత



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రానికి చెందిన యువ క్రీడాకారుడు వడ్ల బాలరాజు ఇటీవల కాలంలో ఆకస్మితంగా మరణించడం జరిగింది.అ యొక్క కుటుంబానికి ఆర్థికంగా ఉండాలని ఉద్దేశంతో ఎస్ ఎస్ సి మిత్రులు అందరు కలిసి 1,50,000 రూపాయలు కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.

## ఆర్మీ లో సెలెక్ట్ అయిన యువకులకు సన్మానం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దేశ సేవ చెయ్యడానికి సిద్ధంగా ఉన్న యువకులు ఆర్మీలో ఇటీవల సెలెక్ట్ అయిన సందర్భంగా అభ్యర్థులకు దామర గిద్ద మండల కేంద్రంలో శుక్రవారం ఇండియన్ గ్యాస్ ప్రొప్రైటర్ కె భీమయ్య గౌడ్ శాలువాతో మరియు లగేజ్ బ్యాగులతో సత్కరించడం జరిగినది. వారు మాట్లాడుతూ మీరు అందరూ యువతకు ఆదర్శం కావాలి అని, దేశ సేవ చేయాలి అని క్రమశిక్షణతో మెలగాలన్నారు.భావి పౌరులకు ఆదర్శంగా నిలవాలని ,మన గ్రామానికి ఎంతో గౌరవం అని సూచించారు.యువకులందరూ భీమయ్య గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంభు లింగం శశిధర్ మాజీ ఉపసర్పంచ్ శెట్టి శ్రీనివాస్ మహేష్ మిక్సింగ్ సి సీ కిష్టప్ప పాల్గొన్నారు

## అడ్డాకులలో ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల కేంద్రంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. అడ్డాకుల మండల కేంద్రంలోని ఎంబి సీయోను చర్చిలో ప్రత్యేక పాటలు పాడుతూ, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు శిలువపై పలికిన ఏడు మాటలను గురించి పాస్టర్ చంద్రశేఖర్ బైబిల్ లో సందేశం చదివారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ చంద్రశేఖర్, ఆనందం, డేవిడ్, చంద్రశేఖర్, సురేష్, రాజేష్, సుందర్, బాలరాజు, సామెల్, సుదర్శన్, యువకులు మహిళలు పాల్గొన్నారు

## నేడు కల్వకుర్తిలో ఎమ్మెల్యే పర్యటన



**కల్వకుర్తి మేజర్ న్యూస్.** నేడు కల్వకుర్తిలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పర్యటిస్తారని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు మున్సిపాలిటీలోని భగత్ సింగ్ తాండాలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు, ఎనిమిది గంటల 30 నిమిషాలకు గుడ్ ఫ్రైడే సందర్భంగా పట్టణంలో శాంతి ర్యాలీ, 9 గంటలకు బస్టాండు, తాహసిల్దార్ కార్యాలయం, పాలమూరు చౌరస్తాలో చలివేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు, 10 గంటలకు క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కాలనీ కోరారు.

## ఎస్ఎఫ్ఐ నూతన జిల్లా కమిటీ ఎన్నిక

### - అధ్యక్షులుగా ప్రశాంత్ కార్యదర్శిగా భరత్





**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 42వ జిల్లా మహాసభలు గురువారం బాలానగర్‌లో నిర్వహించారు. ఈ మహాసభకు 13 మండ లాల నుండి 135 మంది ప్రతినిధులు హాజరయ్యారు.
ఈ మహాసభ దేశంలో నూతన విద్యా విధానాన్ని అమలు చేయకుండా రద్దు చేయాలని, అమ్మాయిలపై దాడులను అరికట్టి కఠిన చట్టాలు తీసుకురావాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ తక్షణమే విడుదల చేయాలని, పాలమూరు విశ్వవిద్యాలయానికి ఐదు వందల కోట్ల నిధులు కేటాయించాలని తీర్మానం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు .అధ్యక్షులుగా ప్రశాంత్, కార్యదర్శిగా భరత్ ఎన్నికయ్యారు .వారు మాట్లాడుతూ, భవిష్యత్తులో విద్యా రంగంలో ఉన్న అనేక సమస్యలపై సమరశీల పోరాటాలు మహబూబ్ నగర్ లో నిర్వహిస్తామని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధ్యక్షులుగా శ్రీనాథ్, నవ్య, నందు, సహాయ కార్యదర్శులుగా రమేష్, రాజేష్, కమిటీ సభ్యులుగా ఈశ్వర్, ప్రశాంత్, సాయి, జ్ఞాపిక, హేమలత, అశోక్, మధు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**వంగూరు మేజర్ న్యూస్.** మండల పరిధిలో విద్యుత్తు లైన్ల మరమ్మత్తు కోసం నేడు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఇన్చార్జి ఎలక్ట్రిసిటీ ఏఈ వెంకటేష్ శుక్రవారం తెలిపారు. మండల పరిధిలోని విద్యుత్ లైన్ మరమత్తు కొరకు 33/11%ఖు% వంగూర్ సబ్‌స్టేషన్, 33/11%ఖు% సర్వారెడ్డిపల్లి సబ్‌స్టేషన్, డిండి చింతపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామలలో శనివారము ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం : ఉప్పల



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ తండా గ్రామ పంచాయతీకి చెందిన అంబోతు గుండ్యా నాయక్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండ్యా నాయక్ ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ శుక్రవారం దహన సంస్కారులకు ఐదువేల ఆర్థిక సాయం తన అనుచరుల ద్వారా అందజేశారు, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, మండల మాజీ కో-ఆప్షన్ సభ్యులు రుక్కుద్దీన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్యనాయక్, దేవయ్య, కృష్ణ, భాస్కర్,నేనావత్ భాను, చిన్యానాయక్, పాండు నాయక్, సక్రు నాయక్,సాంబ నాయక్, చంద్రయ్య, రవి నాయక్, అత్యా నాయక్, రామ్ లాల్ నాయక్ తదితరులు ఉన్నారు

## నకిలీ విత్తనాలు అమ్మిన రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవు : ఎస్.పి డి.జానకి



**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** నకిలీ విత్తనాల అక్రమ రవాణాలను విక్రయాలను అడ్డుకోవడానికి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీల చేస్తున్నామని మహబూబ్ నగర్ జిల్లా ఎస్.పీ డి. జానకి వెల్లడించారు. విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి గుర్తింపు పొందిన కంపెనీ ప్యాకింగ్ లేబుల్ తనిఖీ చేసుకోవాలి విడి విత్తనాలతో అధిక ప్రమాదం గ్రామాల్లోకి వచ్చి విడి విత్తనాలు అమ్మే వ్యాపారులను మధ్యవర్తులను నమ్మవద్దు గుర్తింపు పొందిన విత్తన దుకాణాలు వ్యాపారుల నుండి విత్తనాల కొనుగోలు చేయడం మేలు రైతులకు నాణ్యమైన వితానాలు అందించడం విత్తన సంస్థల డీలర్ల బాధ్యత నకిలీ విత్తనాలు అమ్మితే పి.డి యాక్ట్ తప్పదు ఎస్పీ పేర్కొన్నారు. నకిలీ విత్తనాలు సరఫరా జరిగి రైతులు నష్టపోక ముందే అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలి నకిలీ విత్తనాలు గుర్తించి సీజ్ చేయాలి నకిలీ విత్తనాల వల్ల జిల్లాలో ఒక్క రైతు కూడా నష్టపోవద్దు అని జిల్లా ఎస్పీ డి.జానకీ కోరారు, సంభందిత అధికారులు అందరూ సమన్వయంగా పని చేసి రైతులకు నకిలీ వితనాలు సరఫరా జరగకుండా చూడాలి అన్నారు. రాష్ట్రానికి, దేశానికి వ్యవసాయం ముఖ్యమైన ఆధారం అలాంటి వ్యవసాయం చేసే రైతులు ఆరుగాలం కష్టపడి నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత కూడా విత్తన సంస్థలు డీలర్లు వ్యాపారులపై పై ఉన్నది, విత్తన వ్యాపార డీలర్స్ బాధ్యతగా మంచి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి అన్నారు. రైతులకు వ్యవసాయానికి నష్టం కలిగేలా నకిలీ విత్తనాలు అమ్మితే అలాంటి వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తాము, పీడీ యాక్ట్ తప్పదు షీట్స్ నమోదు చేస్తాం అని హెచ్చరించారు. మహబూబ్ నగర్ జిల్లా సరిహద్దుల ప్రాంతంల నుండి నకిలీ విత్తనాలు ఎక్కువగా సరఫరా అయ్యే అవకాశం ఉన్నది ముందస్తు తనిఖీలు రైతులకు అవగాహన కల్పించడం, డీలర్స్ కు అవగాహన కల్పించడం, సరిహద్దు లలో పటిష్టమైన నిఘా తో నకిలీ విత్తనాలు నివారించాలి అని ఎస్పీ గారు అన్నారు. రైతులతో సమావేశాలు నిర్వహించి చైతన్య పరచాలి గతంలో నకిలీ విత్తనాల కేసుల్లో సంబంధం ఉన్నవారి పై నిఘా ఉంచాలి అని ఆదేశించారు. రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి అని ఎస్పీ గారు విజ్ఞప్తి చేసినారు నాణ్యమైన కంపెనీ విత్తనాలు ఎంచుకోవాలి, లేబుళ్లు ప్యాకింగ్ లేని విత్తనాలు కొనుగోలు చేయవద్దు అని కోరినారు, తక్కువ ధరకు వస్తున్నాయని గ్రామాల్లోకి వచ్చే మధ్యవర్తుల వద్ద విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దు ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్స్ నుండి విత్తనాలు కొనుగోలు చేస్తే మంచిది అన్నారు. ఇతర రాష్ట్రాల నుండి జిల్లాల లనుండి ఎక్కువ మొత్తంలో విత్తనాలు కొనుగోలు చేసే రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని కోరినారు. నకిలీ విత్తనాల గురించి, అనుమానిత బ్రోకర్లు డీలర్ల గురించి పోలీసు వారికి వ్యవసాయ శాఖ అధికారులకు నకిలీ విత్తనాల విక్రయాలలో తరచూ కేసులు నమోదైతే పీడీ యాక్ట్ అమలు నకిలీ విత్తనాల అక్రమ రవాణా విక్రయాలకు సంబంధించిన సమాచారం పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలి అని కోరారు. రైతులు సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ షాప్ నుండి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు.జిల్లా ప్రజలకు, రైతులకు ఎవరైనా నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుల మందులు అమ్ముతున్నారని సమాచారం ఉంటే పోలీస్ వారికి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.

# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### - అంగన్వాడి నుంచి వచ్చే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా వాడాలి - సిడిపిఓ దమయంతి






**లింగాల, మేజర్ న్యూస్:** పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, అంగన్వాడి నుంచి వచ్చే పోషకాహారాలను తప్పనిసరిగా తీసుకోవాలని ఐసిడిఎస్ బల్మూర్ ప్రాజెక్ట్ సిడిపిఓ దమయంతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన లింగాలలో నిర్వహించిన పోషక పక్షం కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు అంగన్వాడి నుంచి వచ్చే పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు. బాలింతలు పుట్టిన బిడ్డకు పాలు ఇవ్వాలని క్రమం తప్పకుండా పిల్లల బరువు చూసుకోవాలని కోరారు. గర్భిణీ స్త్రీలు పోషకాహారంతో పాటు ఆకుకూరలు, పల్లి పట్టిలు, గుడ్డు, ఆకుకూరలు తీసుకోవాలని అప్పుడే తల్లి బిడ్డలు క్షేమంగా ఉంటారని అన్నారు. ప్రతి తల్లి తమ బిడ్డల ఎదుగుదల కోసం తప్పనిసరిగా మంచి పోషకాహారం అలవాటు చేయాలని సూచించారు. ఇంట్లో వండిన ఆహారాన్ని మాత్రమే పిల్లలకు తినిపించాలని సూచించారు. జింక్ ఫుడ్ వల్ల కలిగే నష్టాలను వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. బాల్య వివాహాలు చేయరాదని అన్నారు. చిరుధాన్యాల వల్ల కలిగే ప్రయోజనాలపై కిశోర బాలికలు, బాలింతలు ,గర్భిణీలకు అవగాహన కల్పించారు. పోషక పక్షంలో వివిధ రకాల కూరగాయలతో పాటు ఏర్పాటు చేసిన స్టాల్ ని తిలకించి వాటి గురించి గర్భిణి స్త్రీలకు అవగాహన కల్పించారు. గర్భిణీలకు సీమంతం, పసిపిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ, ఐసిడిఎస్ పోషక అభియాన్ కోఆర్డినేటర్ పార్వతి, వివిధ సెంటర్ల అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అందరు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్



**లింగాల,మేజర్ న్యూస్:** సైబర్ నేరాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. శుక్రవారం లింగాలలో సైబర్ నేరాల అరికట్టడం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలు పెరిగిన ప్రస్తుత కాలంలో సెల్ఫోన్లో వాడకం పెరిగిందని అన్నారు. ప్రతిదీ సెల్ఫోన్ నెంబర్కు లింకు ఉండడంతో సైబర్ నేరగాళ్లు ఏదో లేనిపోని ఆశలు చూపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని గుర్తు చేశారు. సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్ , సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు, డ్రగ్స్ వంటి తదితర అంశాలపై పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. ఇటీవల కాలంలో మహిళలు, పిల్లలను టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలు పెరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థులు, యువత ఇంటర్నెట్ పరిమితికి మించి వాడుతుండడం సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బుకాజేస్తున్నారని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఏటీఎం, పిన్ నెంబర్, సివివి, బ్యాంకు ఖాతా తదితర వివరాలను అడిగితే ఇవ్వరాదన్నారు. ఎవరైనా మీకు లాటరీ తగిలిందని, కొంత డబ్బును సూచించిన బ్యాంకు ఖాతకు జమ చేయాలని ఫోన్ వచ్చిన స్పందించరాదన్నారు. ఏ విధంగానైనా మీకు మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బులు కోల్పోతే వెంటనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆపద సమయంలో సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930కు గాని 100కు గాని ఫోన్ చేసి పోలీస్ ఇతర శాఖల యంత్రాంగం సేవలను పొందాలన్నారు. మహిళలు, చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలని అన్నారు. సైబర్ నేరాలను అరికట్టడంలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## తాడిపర్తిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తాడిపర్తి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మాజీ సర్పంచ్ పేరి లోకా రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వంలో రైతుల ప్రభుత్వమని ప్రతి గింజలు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని సన్న రకం వడ్లు కు500 రూపాయలు బోనస్ ఇస్తుందని తెలిపారు కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో గంధం వంశీకృష్ణ ముచ్చుమారి వెంకటయ్య జోగు బుడ్డయ్య గొల్ల నాగే చేసి కందూరి తిరుపతి హసన్ కమ్మరి రాజు మహిళా సంఘాల సంఘాలు రైతులు ఉన్నారు

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ బహిరంగ సభ పోస్టర్ విడుదల



**గోపాలపేట మేజర్ న్యూస్ :** వరంగల్ జిల్లాలో జరిగే బిఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్ నాయకులు మండల పరిధిలోని బుద్ధారం గ్రామంలో పోస్టర్ల ను విడుదల చేశారు టిఆర్ఎస్ పార్టీ పుట్టి 25 వసంతాలు ఆయన సందర్భంగా ఈనెల 27న వరంగల్ లో జరిగే పార్టీ రజతోత్సవం బహిరంగ సభకు ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు శ్రావణ్ కుమార్ బిల్లా కంటి రాజు ఆర్ వెంకటయ్య శివకుమార్ హరయ నాయక్ రాందాస్ నాయక్ శేఖర్ గౌడ్ పుల్యా నాయక్ పానుగంటి ఓంకార్ ఎండి గౌస్ ఏషామోని శేఖర్ బొగ్గు కుర్మయ్య లక్ష్మయ్య మల్లెల రాజు నందిమల్ల యాదయ్య తోళ్ళ రాఘవేందర్ ఒంగోలు నారాయణ నరసింహారావు గంగపురి రాజు హనుమంతు రాములు కొండయ్య వెంకటయ్య చంద్రయ్య బలరాం ఆంజనేయులు చంద్రమౌళి రాముడు బొక్కలయ్య తదితరులున్నారు

## ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి




**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా సహాయ కార్యదర్శి చింతల నాగరాజు తిరుమలాపూర్ గ్రామంలో ఉపాధి హామీ ప్రదేశాన్ని సందర్శించి కూలీల యొక్క సమస్యలను తెలుసుకుని ఉపాధి హామీ పని దినాలు 200 రోజులకు పెంచాలని మరియు కనీస దినసరి వేతనం 600 రూపాయలు ,అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరి కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేటు తిరుపతయ్య, ఉపాధి కూలీలు పద్మమ్మ, యాదమ్మ, రాములు, మోహన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

## ధరలను ఉపసంహరించుకోవాలి

### - సీపీఐ జిల్లా సమితి సభ్యుడు డాక్టర్ సీహెచ్ శ్రీనివాసులు

**చారకొండ, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం పెంచే వంట గ్యాస్ పెట్రోలు డీజిల్ ధరలను ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు డాక్టర్ చిలివేరు శ్రీ నివాసులు శుక్రవారం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రోజురోజుకు వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి సామాన్య ప్రజలపై భారం మోపుతుందని అన్నారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని లేకుంటే సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఏసారపు ఆశోక్ గౌడ్, నాయకులు జెల్ల బాలయ్యగౌడ్, మద్ది నారయణరెడ్డి, మొగిళ్ల శ్రీను. జెల్ల బాలయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి షూటింగ్ బాల్ క్రీడలను ప్రారంభించిన సీఐ.రామ్ లాల్





**మక్తల్ మేజర్ న్యూస్** తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ వారి ఆదేశాల మేరకు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ లో జిల్లా స్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ బాల బాలికల ఎంపికలను మక్తల్ సీఐ రామ్ లాల్, రాష్ట్ర షూటింగ్ బాల్ ఉపాధ్యక్షుడు బి.గోపాలం ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకొని, క్రీడలను ప్రారంభించి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వలన అనేక లాభాలు ఉన్నాయని ,మానసిక ఉల్లాసము ,శారీరక దృఢత్వం, సంపూర్ణ ఆరోగ్యము, జ్ఞాపక శక్తి పెరుగుతుందని, సమాజంలో గౌరవం ,రెండు శాతం క్రీడా స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు లభిస్తాయని, ప్రతి విద్యార్థి క్రీడలకు, చదువుతోపాటు ప్రాధాన్యత ఇచ్చి క్రీడల్లో రాణించాలని, క్రీడలు నిర్వహిస్తున్న రిటైర్డ్ పిఈటి బి.గోపాలమును సీఐ రామ్ లాల్ అభినందించారు. అలాగే జాతీయస్థాయిలో రాణించి ప్రశంస పత్రాలు పొందిన బాలికలను దివ్య, ప్రవీణ, లక్ష్మి ,మేఘన, విశ్వాస, కౌసల్య, గాయత్రి,మధుప్రియ ,అఖిల, శ్రావణి లను శాలువలతో ఘనంగా సన్మానించి అభినందించారు. అలాగే రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన దివ్య లక్ష్మి ప్రవీణ మేఘన విశ్వాస కౌసల్య అఖిల శ్రావణి మధుప్రియ మల్లీశ్వరి బాలుడు రాజేష్ శివ జగదీష్ మణికుమార్ యోగేందర్ రహీం గణేష్ వెంకటేషులను అభినందించారు వీరందరూ ఈ నెల 25 నుండి 27 వరకు ఊట్కూరు మండలం బిజ్వార్ గ్రామంలో డాక్టర్ శ్రీ శ్రీ శ్రీ ఆదిత్య పరా శ్రీ శక్తిపీఠములో జరుగు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పోటీలలో పాల్గొంటారని కార్యదర్శి ఎస్. రమేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్య ఆంజనేయులు, రమేష్ కుమార్, పిడిలు విష్ణువర్ధన్ రెడ్డి, పి ఈ టి లు స్వప్న, అనిత, రాఘవేందర్, రమేష్, భీమ్ రెడ్డి, తల్లిదండ్రులు నాగమణి, శాంతకుమారి, ఆంజనేయులు, మధుబాబు, కొంతమంది క్రీడాకారులు పాల్గొన్నారు .

## శేరి వెంకటపూర్ గ్రామంలో కూరగాయల సంత ప్రారంభం

### - కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నరసింములు యాదవ్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న శేరి వెంకటాపూర్ గ్రామపంచాయతీ లోని శుక్రవారం నూతనంగా ఏర్పాటుచేసిన కూరగాయల సంతను గ్రామస్తుల తో కలిసి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నరసింములు యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నర్సింములు యాదవ్ మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం గ్రామంలో కూరగాయల సంత ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలతోపాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో, బాలకృష్ణయ్య, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, ఎల్లప్ప యాదవ్, బుగ్గప్ప యాదవ్ ,వెంకట్ రాములు, కృష్ణయ్య, రవి ,నారాయణ గౌడ్ ,శివ రాములు గౌడ్, గోపాల్ రెడ్డి ,ప్రతాపరెడ్డి ,మై బన్న, శేఖర్ గౌడ్, రాజు యాదవ్ ,రవి యాదవ్ మై బన్న యాదవ్ ,మల్లేష్, చెన్నప్ప యాదవ్ ,పెంటన్న యాదవ్, సంజీవ్ యాదవ్ ,చిన్న మోహన్ రెడ్డి ,వెంకటయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని వర్క్ వర్మాంటిన్ మెమోరియల్ చర్చ్ లో శుక్రవారం క్రైస్తవులు గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. క్రైస్తవులు క్రీస్తు మరణాన్ని స్మరించుకుంటూ 40 రోజులుగా ఉపవాస దీక్షలు శుక్రవారంతో ముగిశాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు క్రీస్తు మరణాన్ని గుర్తు చేసుకుంటూ చర్చిలో ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ రెవరెండ్ జేబీ రాజు మానవాళి కోసం యేసు ప్రభు చేసిన కృషి త్యాగాలను క్రైస్తవ సోదరి సోదరులకు వివరించారు. క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు క్రైస్తవ మార్గములో నడుస్తున్న వారికి ఎన్నో ఆధ్యాత్మిక సత్యాలను నేర్పిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ సత్యమార్గాన్ని అలవర్చుకోవాలన్నారు. తల్లిదండ్రుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మనిషి చనిపోయేంత వరకు ఏసుప్రభు బోధనలను స్మరించుకుంటూ సమాజానికి ప్రజలకు ఎలా ఉపయోగకరంగా ఉండాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జోహార్న, వైస్ చైర్మన్ స్టీవెన్ సన్, సెక్రటరీ రామస్వామి, జాయింట్ సెక్రటరీ, జగదీష్, ఇజ్రాయిల్, సురేష్ బాబు, ఇంజమూరి రాజు, ప్రేమ్, విజయ్ కుమార్, బొల్లె రాజు, యూత్ చైర్మన్ నేరటి రవి, సెక్రటరీ ఆనంద్, యూత్ వైస్ చైర్మన్, జ్యోతి ప్రసాద్, ఆనంద్ కుమార్, ఎంబి వార్మంటి న్ మెమోరియల్ చర్చ్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## సంతోషంగా ఉంది : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

### - ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న అంజిలమ్మ రాములు నివాసంలో మధ్యాహ్న భోజనం చేసిన ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** ఈ రోజు చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం హన్వాడ మండల కేంద్రానికి చెందిన సన్న బియ్యం లబ్దిదారులు అంజిలమ్మ రాములు దంపతులతో కలిసి ఆయన మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో రేషన్ షాపుల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేసే వారని, వాటిని చాలా మంది లబ్దిదారులు ఇతరులకు అమ్మి సన్న బియ్యం కొనేవారని , ఇప్పుడు అలా కాదని, ఇచ్చిన మాట ప్రకారం రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. రేషన్ షాపు ద్వారా తీసుకొచ్చిన సన్న బియ్యం తో అంజిలమ్మ వండిన భోజనం చేశానని, ఆమె రుచిగా వంట చేసి మాకు వడ్డించిందన్నారు. నాతోపాటు మా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భోజనం చేశారన్నారు. భోజనం చాలా రుచిగా ఉందని ఆయన చెప్పారు. మంచి భోజనం మాకు పెట్టిన రాములు దంపతులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, నాయకులు కృష్ణయ్య యాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంజీవ్ రెడ్డి, వెంకటయ్య, కె.లక్ష్మన్, నవనీత, యాదిరెడ్డి, ఎస్సీ సెల్ శంకర్, ఎస్టీ సెల్ శంకర్ నాయక్, జె.వెంకటయ్య, రఘు దాసరి, కలీం, తులసి రామ్ నాయక్, ఎంపిడిఓ యశోద తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రుడుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని పిఎస్ సునంద హాస్పిటల్ లో గడిమున్కన్ పల్లి గ్రామానికి చెందిన సాయిబన్న అనే వ్యక్తి ఐదు రోజుల క్రితం ప్రమాదవషత్తు గాయపడి అత్యంత క్రిటికల్ అయినటువంటి పెల్విస్ ఎముక విరగటం తో డా. ప్రసాద్ శెట్టి చికిత్స నిర్వహించారు. చికిత్స అనంతరం ఆయన కోలుకుంటున్న తరుణంలో పేట మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి సాయిబన్న ను పరామర్శించి డాక్టర్ ప్రసాద్ శెట్టి తో చికిత్స గురించి ఆరా చేయడం జరిగింది. ఇటువంటి క్రిటికల్ సర్జరీను అతి తక్కువ ఖర్చుతో విజయవంతం చేయడం పట్ల డా. ప్రసాద్‌శెట్టిను రాజేందర్ రెడ్డి అభినందించారు. డా. దీపికా శెట్టి, బిఆర్ఎస్ నేతలు సుభాష్,చెన్నారెడ్డి, కన్నా జగదీశ్, చంద్రకాంత్, విజయ్ సాగర్ ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా నందు నామాజీ జన్మదిన వేడుకలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్,ప్రముఖ న్యాయవాది, జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగానిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శాలువాలతో ఘనంగా సన్మానించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో, రాజకీయంగా మరెంతో ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆకాంక్షించా రు.సాయంత్రం అంబా భవాని ఆలయంలో నందు నామాజీ తన జన్మదినాన్ని పురస్కరిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్,పట్టణ బిజెపి అధ్యక్షుడు పి.వినోద్ కుమార్ జిల్లా నాయకులు పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## భూభారతితో రైతులకు మేలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూములకు పూర్తి భద్రత భరోసా కల్పించాలని భూభారతి చట్టాన్ని అమలు చేసిందని దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని గోపాలపేట మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ మునిగేళ్ల ప్రవీణ్ కుమార్ తెలిపారు ఈ చట్టాన్ని సమర్థవంతంగా ప్రజలకు అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం సిద్ధమైందని తెలిపారు

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాల్పేట మండల కేంద్రంలో సా వ డ వా ని బా ల య్య (73) అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించి అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొంకి వెంకటేష్ మేస్త్రి బాలయ్య కేతపల్లి వెంకటయ్య సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ కర్రెల శ్రీరాములు పుల్లా యాదవ్ కవెల రాములు తదితరులున్నారు

## నేడు విద్యుత్ సరఫరా 4 గంటలు నిలిపివేత

### - మండల విద్యుత్ ఏఈ సురేష్ బాబు

**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** చిన్నచింతకుంట మండల కేంద్రంతో పాటు ఉంద్యాల, అల్లిపూర్, మద్దూర్, ఎదులాపూర్ గ్రామాలలో 4 గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ ఏఈ సురేష్ బాబు తెలిపారు విద్యుత్ సరఫరాలో అంతరాయం, 33 కె.వి లైన్ చెట్టు కొమ్మలు కొట్టే కార్యక్రమం ఉన్నందున శనివారం ఉదయం 07:00 గంటల నుండి 11.00 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున గ్రామాల, ప్రజలు, వినియోగదారులు వ్యాపారస్తులు, సహకరించగలరని మండల విద్యుత్ ఏఈ సురేష్ బాబు ప్రకటనలో కోరారు.

## గ్రామీణ రహదారులకు మహార్దశ : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** గ్రామీణ రహదారులకు మహార్దశ ప్రారంభమైందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఎస్టీ ఎస్డీఎఫ్ నిధులు 2.24 కోట్ల రూపాయల తో పంచాయతి రాజ్ రోడ్ నుండి దొర్రి తాండా వరకు బిటి రోడ్డు నిర్మాణపు పనులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి తాండా కు బిటి రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగైతేనే గ్రామాభివృద్ధి సాధ్యమని , మన పిల్లలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగు పండుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, టంకర కృష్ణయ్య యాదవ్, లక్ష్మన్ నాయక్, లింగం నాయక్, ధర్మానాయక్ , కె.లక్ష్మన్ , గంగిరెడ్డి , యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంజీవ రెడ్డి, నవనీత, శ్రీశైలం , మేగ్యా నాయక్, రఘు దాసరి, కేశవులు, కలీం, కె.లోకేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 42% బీసీ రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత వచ్చిన తర్వాతనే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలి

### - బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ డిమాండ్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు సంబంధించి చట్టబద్ధత వచ్చిన తర్వాతనే ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి భర్తీ చేయాలని, అప్పుడే బీసీ విద్యార్థులకు మేలు జరుగుతుందని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం శ్రీనివాససాగర్ డిమాండ్ చేశాడు.బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో శనివారం మాట్లాడుతూ ,రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ పూర్తయింది కాబట్టి ఇక ఉద్యోగ నోటిఫికేషన్లకు తెర లేపడం జరిగిందని ఈ నెలాఖరులోగా అన్ని రకాల ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదలవుతాయని ప్రభుత్వ వర్గాలు తెలియజేస్తున్నారని ఆయన అన్నారు.ఎస్సీ వర్గీకరణ పూర్తి చేయడం జరిగింది కానీ ఇటీవల బీసీ వర్గాలకు కేటాయించిన 42 శాతం రిజర్వేషన్ సంగతి ఏంటి? కేంద్ర ప్రభుత్వం నుంచి గాని రాష్ట్రపతి నుండి గాని ఇంతవరకు ఎలాంటి సానుకూలత రాలేదని మాట్లాడుతూ ఎందుకు బీసీల పట్ల, బీసీ నిరుద్యోగుల పట్ల ఇంత వివక్షత ఎందుకు చూపుతున్నారో అర్థం కావడం లేదన్నారు.గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రపతి ఉత్తర్వులు ఆలస్యమవుతున్నాయని జి ఓ ఎం ఎస్ 33.తేదీ 30.09.2022 తెచ్చిన విషయం తెలిసిందే అని దీని ద్వారా ఎస్టీ రిజర్వేషన్ ను 6% నుండి 10% కు పెంచారు. దీంతో అప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక రిజర్వేషన్లు 50% నుండి 54% చేరాయి. గతంలో ఇందిరా సహాని కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు 50% కోటాకు మించి ఉందని కొందరు కోర్టులను ఆశ్రయించారు కూడా కానీ అది ఇంతవరకు ఏమి తేలలేదు. అయినప్పటికీ అదే జీవో మీద ఇప్పటికే తెలంగాణలో అనేక ఉద్యోగాలు భర్తీ కూడా అయ్యాయి అని శ్రీనివాస్ సాగర్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వాలు తెచ్చిన బిల్లులు గవర్నర్ ఆమోదానికి గాని, రాష్ట్రపతి ఆమోదానికి గాని పంపిస్తే మూడు నెలల్లో ఎలాంటి సంకేతాలు రాకపోతే అవి అమలు అవుతాయని ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ తీర్పు మేరకు ఇటీవల తమిళనాడు ప్రభుత్వం గవర్నర్ ఆమోదం లేకుండానే 10 బిల్లులకు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిందనీ ఆయన గుర్తు చేశారు. ఈ పరిస్థితులలో ఎస్సీ వర్గీకరణ పూర్తయింది ఇక రిజర్వేషన్ల సమస్య పూర్తయింది అన్నట్లుగా ప్రభుత్వం భావించి కొత్త ఉద్యోగం నోటిఫికేషన్లు విడుదల చేయడానికి సిద్ధమవుతుంది. కానీ బీసీలకు పెంచిన రిజర్వేషన్ 42% కు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని బీసీ సంఘాలు నిరుద్యోగులు కోరుతున్నారు లేని పక్షంలో బీసీ విద్యార్థులు, నిరుద్యోగులతో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలకు సిద్ధమవుతామన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి: పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ



**గండీడ్ మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి గండీడ్ మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గిర మోని లక్ష్మీనారాయణ అన్నారు.శుక్రవారం లింగాయ పల్లి గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్వింటాల్ ఏ గ్రేడ్ వరి ధాన్యానికి 2320 రూపాయలు,కామన్ గ్రేడ్ వరి ధాన్యానికి 2300 రూపాయల మద్దతు ధర తో పాటు క్వింటాల్ సన్న రకం వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ అదనంగా ప్రభుత్వం అందజేస్తుంది అని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు పుల్లారెడ్డి, అనంత లక్ష్మారెడ్డి, నాయకులు ఆశిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, రాములు,చెన్నయ్య,పిఎసిఎస్ సీఈఓ ఆశన్న,రైతులు పాల్గొన్నారు.

## పాప విముక్తి కోసమే యేసు ప్రాణ త్యాగం

### - ఎంబి సీయోను చర్చిలలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు





**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మనుషులు పాపంలో కురుకు పోయిన మానవాళి కోసము ఏసుక్రీస్తు సిలువ త్యాగం చేశారని పాస్టర్ రెవ రెండ్ గిద్యోన్ తెలిపారు శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఎంబి సీయోన్ చర్చిలో క్రైస్తవ సోదరులు 40 రోజులపాటు నియమ నిష్ఠలు భక్తిశ్రద్ధలు ఉపవాస దీక్షల తో ప్రత్యేక ప్రార్థనలు చేశారు గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా చర్చిలో గుడ్ ఫ్రైడే సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి సంఘ సెక్రటరీ జి ,యోన అధ్యక్షతన నిర్వహించారు సంఘం పాస్టర్ గిద్యోన్ సందేశం ను వివరించారు ప్రజల కోసం ఏసుక్రీస్తు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు సిలువ మీద తన దేహానికి చీరలు కొడుతున్న వారిని కూడా క్షమించమన్నారు పరమ పవిత్రమైన రోజు అన్నారు సమస్త మానవాళి పట్ల ప్రేమ నిస్సహాయిల పట్ల జాలి అవదులు లేని త్యాగం సడలని ఓర్పు శత్రుపట్ల క్షమాపణ గుణం అనే గొప్ప లక్షణాలను కలిగి ఉండటం కరుణామయుడైన ఏసుక్రీస్తు కె సాధ్యమైందన్నారు గుడ్ ఫ్రైడే ను దైవ ప్రార్థనలతో జరుపుకోవాలని ప్రజల మధ్య శాంతి సమరస్యము విరజిల్లాలన్నారు యేసు క్రీస్తు సిలువపై పలికిన 7 మాటలను ఒక్కొక్కరు చెప్పి వినిపించారు 1,వ మాటను తండ్రి వీరేమి చేయుచున్నారో వీరేరుగరు గనుక వీరిని క్షమించు ఎల్ ఎం తిమోతి వినిపించారు 2,వ మాట నేడు నీవు నాతో కూడా పరదైసులో ఉందువు సంఘ సహాయ సెక్రెటరీ యస్ ఆనంద్ వినిపించారు 3 వ,మాట అమ్మ ఇదిగో నీ కుమారుడు అని తన తల్లితో ఇదిగో నీ తల్లి అని తన శిష్యునితో చెప్పెను యూత్ చైర్మన్ సి సౌలు రాజ్ వినిపించారు 4 వ మాట నా దేవా నా దేవా నన్ను ఎందుకు చెయ్యి విడిచితివి ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఎస్ శేఖర్ వినిపించారు 5 .వ మాట లేఖనములు నెరవేరునట్లు నేను దప్పిగోను చున్నాననేను సంఘ చైర్మన్ జి మోష వినిపించారు 6.వ మాట సమప్తమైనదని తలవంచి తన ఆత్మను అప్పగించెను సంఘ పాస్టరమ్మ జెమీమా వినిపించరు 7వ మాట తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను సంఘ పాస్టర్ రెవ,రెండ్ గిద్యోన్ వినిపించారు గుడ్ ఫ్రైడే వేడుకలను నల కేంద్రంతోపాటు మండలంలోని ఉంద్యాల పర్థిపూర్ నెల్లికొండి వడ్డేమాన్ ఏదులాపూర్ మద్దూర్ కురుమూర్తి ముచ్చింతల లక్ష్మీదేవి పూర్ గ్రామాలలో నీ చర్చిలలో పాస్టర్లు గుడ్ ఫ్రైడే సందేశమును వివరించి ప్రత్యేక ప్రార్ధనలు వినిపించారు ఈ కార్యక్రమంలో సంఘస్తులు శ్రీ సుదర్శన్ జి పిలోగు ప్రతాప్ మాలగర్ సి యాకోబు ఎల్ ఎం రాజు సి మోష ఎండి బాబు ఎస్ పురుషోత్తం ఎంబీసీ యూత్ ఆయా గ్రామాల సంఘ పాస్టర్లు చైర్మన్లు సంఘస్తులు పాల్గొన్నారు

## నాసిరకం సివరేజీ నాలా నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ మీద కఠిన చర్యలు తీసుకోవాలి : సి.ఆర్. స్వరూపారాణి



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః జలమండలినుంచి సివరేజీ నాలా నిర్మాణ పనుల టెండర్‌ను దక్కించుకుని, నాసిరకంగా నిర్మాణ పనులు చేపట్టిన సంబంధిత కాంట్రాక్టర్‌మీద కఠిన చర్యలు తీసుకోవడమేగాక, సంబంద్రిత కాం ట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో ఉంచాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న జల మండలి ఉన్నతాధికారులమీదకూడ న్యాయ విచారణ జరపాలని ప్రముఖ సంఘ సేవకురాలు సి.ఆర్. స్వరూపారాణి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం విజయనగర్‌కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సి.ఆర్. స్వరూపారాణి మాట్లాడుతూ బేగంపేట్‌లోని ప్రకాష్‌నగర్‌నుంచి కూకట్‌పల్లివరకు నిర్మించే మురికినీటి నాలా నిర్మాణ పనులను సంబంధిత కాంట్రాక్టర్ తూతూమంత్రంగా కేవలం 30శాతం మేరకు నిర్మించి,100శాతం మేరకు నిర్మాణ పనులు చేపట్టినట్లు, ఏకంగా బిల్లులనుకూడ తయారుచేసి,జలమండలి ఉన్నతాధికారులకు సమర్పించి, అందుకు జలమండలి ఉన్నతాధికారులుసైతం టెండర్ బిల్లును చెల్లించేందుకు సిద్ధం కావడంలో పెద్ద మొత్తంలో కుంభకోణం దాగి ఉందని, ఈ కుంభకోణాన్ని వెలికితీయవల్సిన బాధ్యత జలమండలి విజిలెన్స్ అధికారులమీద ఉందని ఆమె చెప్పారు. సుమారు రెండున్నర కోట్లమేరకు సివరేజీ నాలా నిర్మాణంలో కుంభకోణం జరిగిందని, ఈ కుంభకోణాన్ని ఛేధించవల్సిన పూర్తి బాధ్యత జలమండలి మేనేజింగ్ డైరెక్టర్‌మీదే ఉందని,తూతూ మంత్రంగా చేపట్టిన నాలా నిర్మాణ పనుల బిల్లును సంబంధిత కాంట్రాక్టర్‌కు చెల్లించకుండా ఆర్థిక శాఖకూడ చెల్లింపును నిలిపివేయాలని ఆమె కోరారు. మురికినీటి నాలా,చెక్ డ్యామ్,కాఫర్ డ్యామ్ నిర్మాణంవల్ల స్థానిక ప్రజల అవసరాలు తీరిపోతాయని ఎంతో సంతోషపడ్డ ప్రజలకు చివరికి నిరాశే మిగిలిపోయిందని,ఈ నాలా నిర్మాణంలో పెద్ద మొత్తంలో నిధులు దుర్వినియోగం అయినా,జల మండలి ఉన్నతాధికారులు,విజిలెన్స్ అధికారులు,క్వాలిటీసెల్ అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరించడం ఎంతో సిగ్గుచేటు విషయమని ఆమె ఏద్దేవా చేశారు. జలమండలి బయటపడింది ఈ ఒక్క సంఘటన అయినా,గతంలో ఏంతమేరకు స్కామ్‌లు చోటుచేసుకున్నాయో దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చుని,జల మండలి నిధులను కొల్లగొట్టేందుకు సంబంధిత అధికారులు,కాంట్రాక్టర్లతోపాటు క్వాలిటీ సెల్,విజిలెన్స్ అధికారులుకూడ చూసిచూడనట్లుగా వ్యవహరించడంవల్లనే, ఈ స్కామ్‌కు తగిన అవకాశం కలిగిందని ఆమె ఆరోపించారు. ఈ కుంభకోణం వెనుక ఏవరెవరి హస్తం ఉందో,వారి పాత్రను బట్టబయలు చేయవల్సిన బాధ్యత జలమండలి ఉన్నతాధికారులదేనని ఆమె ఆరోపించారు. జలమండలిలోనే కిందిస్థాయ అధికారి విధులు నిర్వహిస్తూనే,తన బంధువుల పేరిటనే సివరేజీ నాలా నిర్మాణ పనుల టెండర్‌ను దక్కించుకున్నాడంటే,అతనికి జలమండలి బోర్డులో ఏంతమేరకు అధికారుల అండదండలు ఉన్నాయో అర్థం అవుతుందని,సంబంధిత కాంట్రాక్టర్‌కు సహకరించిన అధికారులమీదకూడ కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**★ఉదయం 9 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ నిలిపివేత**



యాప్రాల్ (జవహర్ నగర్), మేజర్‌న్యూస్ః 11 కేవి ఫీడర్ మరమ్మత్తుల కారణంగా శనివారం యాప్రాల్, కందిగూడ ఎలక్ట్రిసిటీ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు యాప్రాల్ ఉపకేంద్రం ఏఈ ఆర్ లక్ష్మిబాయి తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి స్వర్ణాంధ్ర హౌసింగ్ ఫేస్ 1, ప్రకృతిక్ విహర్, జికే జెనిత్ అపార్ట్‌మెంట్, మేఘాద్రి హైట్స్, కిందిబస్తి, రిజిస్ట్రేషన్ కాలని, బైసన్ ఎంక్లేవ్, ధార ఎంక్లేవ్, జీకే విల్లాస్, 9.30 నుంచి 10 గంటల వరకు రాఘువ కళ్యాణ్ ఎస్టేట్స్, రాజ రాజేశ్వరి గార్డెన్స్, ఆకాష్ ఎంక్లేవ్, చిన్న కందిగూడ, కళ్యాణ్‌పూరి, 10 గంటల నుంచి 10. 30 గంటల వరకు అనిత ఎంక్లేవ్, జేజే నగర్, ఎస్వీ నగర్, గోదావరి గార్డెన్స్, గోవర్ధనపురి గార్డెన్స్, సాయికృప కాలనీ, సైల్వాన్ గ్రీన్స్, హెచ్‌పి పెట్రోల్ పంప్, రాయల్ గార్డెన్స్, సూర్య నగర్, మని ఎంక్లెవ్, ప్రతిమ ఎంక్లేవ్, భాను ఎస్టేట్స్, పటేల్ గోల్ఫ్ లింక్స్, ఈలైట్ కాలనీ, సూర్య అవెన్యూ, 11 గంటల నుంచి 11.30 గంటల వరకు శైలీ గార్డెన్స్, సిబిఆర్ క్రిష్ణవేణి ఎస్టేట్స్, మారు ఎంక్లేవ్స్ జుపల్లి హిల్స్ సాయి క్రి ష్ణ ఎంక్లేవ్ ఫేస్ 1,2, 3 తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునట్లు ఏఈ పేర్కొన్నారు. వినియోగదారులు గ మనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.



ఎర్రగడ్డ.. డివిజన్ గొల్ల కురుమ యాదవ్ సంఘం కమిటీ సభ్యులు వేల్పుల యాదగిరి యాదవ్ జన్మదినం సంబురాల్లో భాగంగా కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు, జూబ్లీహిల్స్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్‌ను తన నివాసంలో యాదగిరి యాదవ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ మేరకు నవీన్ యాదవ్ ఆయనను శాలువాతో సత్కరించి స్వీట్ తినిపిస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత సేన ఎస్సీ సెల్ అధ్యక్ష్యులు చంద్ర శేఖర్, కే.లాలు ప్రసాద్ యాదవ్, ఆకాష్ , సయ్యద్ మదర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంజన్ కుమార్ యాదవ్ దిష్టిబొమ్మ దహనం - బిజే వైఎం నేతల నిరసన



సోమాజిగూడ/మేజర్ న్యూస్:కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలు చేసిన ఘటన ను ను నిరసిస్తూ , కాంగ్రెస్ నేత అంజన్ కుమార్ యాదవ్ పై భాజపా యువ మోర్చా హైదారాబాద్ సెంట్రల్ జిల్లా ఆధ్వర్యంలో తీవ్ర నిరసన వ్యక్తమైంది. ఖైరతాబాద్ చౌరస్తాలో అంజన్ కుమార్ యాదవ్ దిష్టిబొమ్మను దహనం చేస్తూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా బి. జే . వై .ఎం నాయకులు అరుణ్ కుమార్, అవినాష్, ఫణి కుమార్, చక్రి, దండుగుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో అంజన్ కుమార్ యాదవ్ పై ఫిర్యాదు చేశారు .అనంతరం వారు మాట్లాడుతూ ఆయనను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు."కిషన్ రెడ్డి ప్రజల అభిమానం పొందిన నేత అని ఆయనపై చేసిన అసభ్య వ్యాఖ్యలను తాము ఖండిస్తున్నామని అన్నారు. ఇటువంటి మాటలు మాట్లాడిన వ్యక్తి కి తగిన శిక్ష పడాలని పోలీసుల పిర్యాదు లో డిమాండ్ చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ నిరసన ప్రదర్శనలో భారీగా బి. జే . వై .ఎం నేతలు భారీగా హాజరై, అంజన్ కుమార్ యాదవ్ కి వ్యతిరేకంగా నినాదాలు చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తపరిచారు.

## తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ చైర్‌పర్సన్‌గా డా. జస్టీస్ షమీమ్ అఖ్తర్ పదవీ బాధ్యతల స్వీకరణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ నూతన చైర్‌పర్సన్‌గా డా. జస్టీస్ షమీమ్ అఖ్తర్ గురువారం ఉదయం కమీషన్ కార్యాలయంలోగల తన ఛాంబర్‌లో కమీషన్ నూతన చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా జ్యూడిషియల్ సభ్యులుగా శివాది ప్రవీణ,నాన్ జ్యూడిషియల్ సభ్యులుగా డా. బి. కిశోర్‌లు నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కమీషన్ నూతన చైర్‌పర్సన్ షమీమ్ అఖ్తర్ ఆధ్వర్యంలో నూతన కోర్ట్‌ను నిర్వహించి,మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించి 300 మేరకు పాత కేసులను ప్రత్యేకంగా పరిశీలించారు. పెండింగ్‌లోనున్న ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడమే కాకుండా మానవ హక్కులను కాపాడేదిశగా చర్యలను తీసుకోవడం జరిగిందని కమీషన్ చైర్‌పర్సన్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమీషన్ చైర్‌పర్సన్ డా. జస్టీస్ షమీమ్ అఖ్తర్ మీడియాతో మాట్లాడుతూ కమీషన్ సభ్యులతోకల్సి నేడు పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగిందని,తాము వెంటనే కేసులపై తగిన విచారణను ప్రారంభించామన్నారు. మానవ హక్కుల పరిరక్షణ చట్టం,1993లో పేర్కొనబడిన లక్ష్యాలను సాధించడానికి కమీషన్ పటిష్టంగా కృషి చేస్తుందన్నారు.

## 'మెగాసిటీ' డా.బీఆర్ అంబేద్కర్ ఎక్స్‌లెన్సీ అవార్డ్సు ప్రదానం...



రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః మెగాసిటీ నవ కళావేదిక, మదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని డా.బీఆర్ అంబేద్కర్ ఎక్సెలెన్సీ అవార్డ్సు2025-ప్రదానం చేసారు. ఈ వేడుక రవీంద్రభారతిలో జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మెన్ డా.జీ.చిన్నారెడ్డి, ప్రభుత్వ విప్ డా.జే.రామచంద్రునాయక్, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞశర్మ అతిథులుగా హాజరయ్యారు. డా.సీహెచ్.రఘురామారావు, డా.టి.ఆనందమూర్తి,రాపోలు భాస్కర్‌నేత, కంజర్ల ఈశ్వర్ చారి పాల్గొన్నారు. అంకెనపల్లి మల్లికార్జునరావు(వ్యవస్థాపక అధ్యక్షులు), ఆర్గనైజింగ్ సెక్రటరీలు రాఘవ, సాయినాథ్, ఆర్.సాయికుమార్‌లు కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. కళ్యాణ్ కోటంరాజు,ప్రవీణ,నర్మదలచే సంగీత విభావరి నిర్వహించారు. వ్యాఖ్యాన శిరోమణి రమణాచారి యాంకరింగ్ నిర్వహించారు. 33మంది ప్రతిభావంతులకు అవార్డులను ప్రదానం చేసారు. డా.జీ.రవిబాబు, ఏ.వేణు, బి.నర్సింహ్మా,జగన్‌ఏ, ఎం.రమాదేవి, ఎల్.సత్యనారాయణ, డా.రీనా మాథ్యూ,గుర్రం లావణ సీహెచ్.రమ్యక్రిష్ణ, డా.గంగుల లావణ్య కౌశిల్,ప్రొ.ఉమా ఎన్.దుల్వేర్, డా.ఎం.నీలిమ -తదితరులు అవార్డులు అందుకున్నవారిలో ఉన్నారు.

## కళావైభవం...!




రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః జై జవాన్ జై కిసాన్ జైకళాకర్(వ్యవస్థాపక అధ్యక్షులు కే.వెంకట రమణారావు) -సంస్థ వరల్డ్ హెల్త్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు.టాలెంట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సు ప్రదానం చేసారు.డా.సముద్రాల వేణుగోపాలాచారి,చకిలం సుధాకర్,తుమ్మలపల్లి రామసత్యనారాయణ ,పి.కళ్యాణి,వి.సంజయ్‌కుమార్,డా.వేదాంతం డి.చక్రవర్తి, ఏ.మమత-అతిథులుగా హాజరయ్యారు. అనిత కిరణ్, వి.శ్రీనివాస్,శ్వేత గోవిందరాజులు, ఎం.సాయిలక్ష్మి, కొండపల్లి నవ్యలు పాల్గొన్నారు. నృత్యగురువులు-అనుష, వి.దశరథ్, డింపుల్,ఎన్.ఛాయాచంద్రిక,వై.మీనాక్షి, ,కావూరి నాగజ్యోతి పాల్గొన్నారు.బాలల నృత్యాలు అలరించాయి

## బీసీల మహాధర్నా!



రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ఃతెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద గల ధర్నాచౌక్‌లో బీసీల మహాధర్నా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలని,9వ షెడ్యూల్‌లో చేర్చాలనే డిమాండ్‌తో ఈ ధర్నా జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన విద్య,ఉద్యోగ,స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలని మేకపోతుల కోరారు.దేశవ్యాప్త జనాభాలెక్కల్లో సమగ్ర కులగణన నిర్వహించాలని కోరారు. బీసీలకు ప్రత్యేక కేంద్ర మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ధర్నాలో బీసీ నేత హనుమంతరావు, రాజ్యసభ సభ్యుడు ఆర్.క్రిష్ణయ్య, బీఆర్‌ఎస్‌నేత , మధుసూదనాచారిలు ఈ ధర్నాలో పాల్గొని సంఘీభావం తెలిపారు. పలు కులసంఘాల నేతలు,బీసీ మేధావి ఆళ్ళరామకృష్ణ ఈ ధర్నాలో పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ లివర్ దినోత్సవం

**-తెలుసుకోవాల్సిన లివర్ వ్యాధులపై 9 విషయాలు, -డా. రావుల ఫణి కృష్ణ, సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్టు, జిఐ ,హెచ్పిబి ఆంకాలజిస్టు, బేరియాట్రిక్, మెటబాలిక్, -రోబోటిక్ సర్జన్, లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ కిమ్స్ హాస్పిటల్స్ కొండాపూర్**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: జీవనశైలి మార్పులే లివర్ వ్యాధులకు ప్రధాన కారణం, ప్రపంచవ్యాప్తంగా లివర్ వ్యాధులకు ప్రధానంగా కారణమని నివేదికలు చెబుతున్నాయి. నాన్-అల్కహోలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ మద్యపానం. అధికంగా ప్రాసెస్డ్ ఫుడ్,పంచదార, కొవ్వు పదార్థాలు తీసుకోవడం, కదలికలేని జీవనశైలి కారణంగా బరువు పెరుగుతున్నారు. దీని ఫలితంగా ఫ్యాటీ లివర్, టైప్ 2 డయాబెటిస్, మెటబాలిక్ సిండ్రోమ్ వంటి వ్యాధులు వస్తాయి. మద్యం పానాన్ని మానుకోవడం, సురక్షిత లైంగిక సంబంధాలు, డ్రగ్స్ మానివేయడం వంటి జీవనశైలిలో మార్పులు వల్ల లివర్‌ను రక్షించుకోవచ్చు.

- మద్యం లివర్‌కు హానికరం: ఎక్కువగా మద్యం తీసుకోవడం వలన లివర్, ప్యాంక్రియాస్, మెదడు పై తీవ్ర ప్రభావం చూపుతుంది. అయితే పూర్తిగా మద్యం మానేయడం ఉత్తమం.తక్కువగా తీసుకుంటే లివర్ దానిని మెటబలైజ్ చేయగలదు. కానీ ఇది ఆరోగ్యకరమైన లివర్ ఉన్నవారికి మాత్రమే వర్తిస్తుంది. ఫ్యాటీ లివర్, హెపటైటిస్ బి, సి ఉన్నవారికి మాత్రం మద్యం పూర్తిగా మానివేయాలి.
- లివర్ వ్యాధి సైలెంట్ కిల్లర్: లివర్ వ్యాధుల ప్రారంభ దశలో లక్షణాలు కనిపించవు. మొదటగా ఇన్ఫ్లమేషన్ (హెపటైటిస్) వస్తుంది, దీని నుంచి సిరోసిస్ (లివర్ గట్టిపడడం) దశకు చేరుకోవడానికి 5-15 సంవత్సరాలు పడుతుంది. లక్షణాలు కనిపించే సమయానికి వ్యాధి ముందంజ లోకి వెళ్లిపోయినట్టే. కాబట్టి రిస్క్ ఉన్నవారు ముందుగానే పరీక్షలు చేయించుకోవడం, జీవనశైలిలో మార్పులు చేయడం చాలా అవసరం.
- ఫ్యాటీ లివర్‌కు మందులతో పరిష్కారం లేదు :
ఫ్యాటీ లివర్‌కు మందులు తక్కువ ఉపయోగపడతాయి. జీవనశైలి మార్పుల ద్వారా బరువు తగ్గడం మాత్రమే ఫ్యాటీ లివర్‌ను రివర్స్ చేయగలదు. బరువు తగ్గడం ద్వారా మాత్రమే ఫైబ్రోసిస్, సిరోసిస్ నుండి తప్పించుకోవచ్చు. అవసరమైతే బేరియాట్రిక్ సర్జరీ కూడా అవసరం కావొచ్చు. మద్యం వల్ల వచ్చిన లివర్ డామేజ్‌కు మద్యం మానేయడమే ముఖ్య పరిష్కారం.
- పసకలు (జాండిస్) ఒక లక్షణం మాత్రమే %-% జాగ్రత్తగా ఉండాలి, మన దేశంలో జాండిస్ వచ్చినప్పుడు మూఢ నమ్మకాలు ఎక్కువగా ఉంటాయి. చాలా వైరల్ హెపటైటిస్‌లు సహజంగా తగ్గిపోతాయి. కానీ నాటు వైద్యం వల్ల అనేకమంది డ్రగ్-ఇండ్యూస్డ్ లివర్ ఇంజురీకి గురవుతున్నారు. జాండిస్ అనేది ఒక లక్షణం మాత్రమే, వ్యాధి కాదు. ఇది రాళ్లు, క్యాన్సర్, ఇన్‌ఫెక్షన్లు, రక్త సంబంధిత వ్యాధులు వంటివి కారణంగా వస్తుంది, దీనికి నిపుణుల పరిశీలన అవసరం.
- లివర్ క్యాన్సర్‌ను మొదటి దశలో గుర్తించాలంటే స్క్రీనింగ్ తప్పనిసరి: లివర్ క్యాన్సర్ మొదటి దశలో ఏ లక్షణాలు కనిపించవు. జాండిస్, నొప్పి చాలా ముందుగా ఉంటుంది.మద్యం సేవించేవారు, హెపటైటిస్ బి,సి ఉన్నవారు, మెటబాలిక్ వ్యాధులున్నవారు క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోవాలి.
- లివర్ క్యాన్సర్‌కు ప్రత్యేక చికిత్స అవసరం:లివర్ క్యాన్సర్‌కు రేడియోథెరపీ, సాధారణ కెమోథెరపీ పని చేయవు. ప్రత్యేక టార్గెట్ థెరపీ, ఇమ్యునోథెరపీ, స్థానికంగా చేసే ట్రీట్‌మెంట్లు అవసరం. లివర్ ట్రాన్స్‌ప్లాంట్ కూడా కొంతమందికి అవసరం కావొచ్చు. ఈ చికిత్సలు చేయాలంటే మల్టీ-డిసిప్లినరీ టీమ్ ఉండే స్పెషలైజ్డ్ సెంటర్స్ అవసరం.- ప్రతి సిరోసిస్ రోగికీ ట్రాన్స్‌ప్లాంట్ అవసరం లేదు: లివర్ ఆకారాన్ని కాకుండా, దాని పనితీరును బట్టి ట్రాన్స్‌ప్లాంట్ అవసరమా లేదో నిర్ణయిస్తారు. స్కోర్ 16 కంటే ఎక్కువగా ఉన్నప్పుడు లేదా చైల్డ్ బి, సి స్టేజ్ వచ్చినప్పుడు మాత్రమే ట్రాన్స్‌ప్లాంట్ గురించి మాట్లాడాలి. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో (అసైటీస్, ఎన్సెఫలోపతి, క్యాన్సర్) ముందుగానే ట్రాన్స్‌ప్లాంట్ అవసరం పడవచ్చు.- ఎండ్ స్టేజ్ లివర్ డిసీజ్‌కు ట్రాన్స్‌ప్లాంట్ పరిష్కారం: లివర్ ట్రాన్స్‌ప్లాంట్ ప్రయోగాత్మక విధానం కాదు.ఇది గత 40 ఏళ్లుగా విజయవంతంగా చేస్తున్న చికిత్స. భారతదేశంలో ఏటా 5000 కంటే ఎక్కువ ట్రాన్స్‌ప్లాంట్లు జరుగుతున్నాయి, 90-95% విజయం సాధిస్తోంది. పేషెంట్ ఆరోగ్య స్థితి మరియు వ్యాధి తీవ్రతపై ఆధారపడి ఫలితాలు మారుతాయి. కాబట్టి ఆలస్యం చేయకుండా నిపుణుల వద్దకు వెళ్ళడం అత్యంత అవసరం.

## ఖైరతాబాద్ షారూన్ చర్చ్‌లో గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న కార్పొరేటర్ విజయ రెడ్డి



సోమాజిగూడ/మేజర్ న్యూస్:గుడ్ ఫ్రైడే సందర్భంగా ఖైరతాబాద్‌లోని షారూన్ చర్చ్‌లో ఈరోజు ప్రత్యేక ప్రార్థనలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ , కార్పొరేటర్ పి. విజయ రెడ్డి పాల్గొన్నారు.ఆమెతో పాటు స్థానిక నాయకులు జి. నరసింహ (ఎస్.సి. సెల్ ప్రెసిడెంట్, బంజారాహిల్స్ డివిజన్), జి. యాదగిరి ముదిరాజ్, మహిళా నాయకురాలు మాధురి, అనురాధ తదితరులు పాల్గొని ప్రార్థనలలో భాగస్వాములయ్యారు. గుడ్ ఫ్రైడే మహత్యాన్ని వివరించిన విజయ రెడ్డి సమాజంలో శాంతి, ఐక్యత, ప్రేమ పరస్పర గౌరవం వంటి విలువల ప్రచారానికి పిలుపునిచ్చారు.చర్చ్ నిర్వాహకులు ఈ ప్రత్యేక ప్రార్థనలను అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రజలు భారీగా హాజరై వేడుకలను ఆధ్యాత్మికంగా చేసుకున్నారు.

## పశ్చిమ బెంగాల్‌లో హిందువులపై జరుగుతున్న హింసను నిరసిస్తూ రేపు రాష్ట్రవ్యాప్త ఆందోళన : వి. హెచ్. పి.

సోమాజిగూడ/మేజర్ న్యూస్:పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో హిందువులపై జరుగుతున్న మారణకాండను విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా నిరసిస్తోంది. బెంగాల్ రాష్ట్రంలో హిందువులకు రక్షణ కల్పించాలని, ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్న ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తుంది. %బౌలాఖీ% బిల్లు పేరుతో హిందువులను అత్యంత దారుణంగా హింసకు గురి చేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేపు (శనివారం, 19వ తేదీన) నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు సంస్థ రాష్ట్ర అధ్యక్షులు భోజన పల్లి నరసింహమూర్తి, జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్, రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వారు ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు నిర్వహించి , జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కలెక్టర్ల ద్వారా రాష్ట్రపతికి వినతి పత్రాలను చేరాలని విన్నవించనున్నట్లు తెలిపారు. హిందూ బంధువులందరూ అధిక సంఖ్యలో హాజరై నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. వకఫ్ చట్టం పేరుతో హిందువులను టార్గెట్ చేసుకొని.. బంగ్లాదేశ్ సరిహద్దు ప్రాంతాల్లో తీవ్ర అలజడి సృష్టిస్తున్న ఉగ్రముఖలను కఠినంగా అణచివేయాలని డిమాండ్ చేశారు. వెంటనే పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని, హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు .

## వేసవి కాలం ముగిసే వరకూ మజ్జిగ పంపిణీ చేస్తాం

**- జీడి సంపత్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి డివిజన్ అధ్యక్షుడు**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : వేసవి కాలంలో వడ దెబ్బ బారిన పడకుండా ప్రతి రోజు తాను మజ్జిగ పంపిణి చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి 140 డివిజన్ అధ్యక్షుడు జీడి సంపత్ కుమార్ గౌడ్ తెలి పారు. శుక్రవారం ఆయన తన ఆర్ కే నగర్, బస్ స్టాప్ వద్ద బట్టర్ మిల్క్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ గౌడ్ మాట్లా డుతూ..మానవ సేవే మాధవ సేవ అన్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాలు మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు చోట్ల విరివిగా చలివేంద్రాలను ఏర్పాటు చేసి మల్కా జిగిరి ప్రజలకు తమ వంతు సేవలు అందిస్తున్నా మని ఆయన తెలిపారు. ఆయా కేంద్రాల వద్ద ఈ వేసవి కాలం పూర్యయ్యే వరకూ మల్కా జిగిరి డివిజన్ పరిధిలోని ప్రధాన రహదారి కూడళ్ళలో ప్రతి రోజు తామందరం పాదచా రులు, వాహనదారులకు, బస్సు ప్రయాణీకు లకు బట్టర్ మిల్క్ పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. వేసవి కాలంలో తమ పనులు నిమిత్తం తప్పని సరిగా ఎండలో తిరిగే ప్రయాణికులకు చల్లని మంచి నీరు, మజ్జిగ అందిస్తే వారి దాహర్తి తీరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు సంజయ్, దొంతి శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, ప్రభాకర్,అనిత, మురళి,అరుణ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ నూతన చైర్‌పర్సన్ షమీమ్ ఆఖ్తర్‌నుకల్సి శుభకాంక్షలు తెలిపిన రాష్ట్ర డి.జి.పి. డా. జితేందర్



సిటీబ్యూరో, మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ నూతన చైర్‌పర్సన్‌గా షమీమ్ ఆఖ్తర్ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డా. జితేందర్,అదనపు డి.జి.పి.( లా అండ్ ఆర్డర్ )మహేష్ భగవత్‌లు మర్యాద పూర్వకంగా జస్టీస్ చైర్‌పర్సన్ షమీమ్ ఆఖ్తర్‌నుకల్సి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## ఆరోగ్య సంజీవని.. ముఖ్యమంత్రి సహాయనిధి..

**-లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీలు చెక్కులు పంపిణీ**



కొంపల్లి, మేజర్‌న్యూస్ః కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంకు చెందిన ఆకుల ధనుష్ గౌడ్ (20) తండ్రి ఏ.జుగల్ కిషన్, జగద్గిరిగుట్టకు చెందిన ఫర్హానా బేగం (55) భర్త మహమ్మద్ ఫైజుద్దీన్‌ల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక బీఆర్ఎస్ నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఒక్కొక్కరికి రూ. 1.50 లక్షల చొప్పున మొత్తం మూడు లక్షల విలువ గల ఎల్ఓసీ చెక్కులను మంజూరు చేయించారు. ఈ క్రమంలో శుక్రవారం చింతల్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గాజులరామారం, జగద్గిరిగుట్ట డివిజన్లకు చెందిన ప్రజాప్రతినిధులు, డివిజన్ల అధ్యక్షులు, నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసీ చెక్కులను అందజేశారు. నియోజకవర్గంలో ఏ ఒక్క నిరుపేద అనారోగ్యంతో బాధపడుతున్నా నేనున్నానంటూ వారికి మానసిక ధైర్యాన్ని ఇచ్చి సహాయం చేసే నాయకులు మన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, విజయ్ రాంరెడ్డి, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అజం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాక్స్ డ్రైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని భ్రమరాంబికా నగర్ లో నూతనంగా చేపట్టిన బాక్స్ డ్రైన్ పనులను శుక్రవారం కార్పొరేటర్ శ్రవణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షాకాలం కన్నా ముందే బాక్స్ డ్రైన్ పూర్తి చేయాలని, తద్వారా మల్కాజిగిరిలో 80% వరద ముంపును నివారించవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో రంగరాజన్, నర్సింహా, కృష్ణగౌడ్, లీలావతి, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## దళితరత్న అవార్డులు ప్రదానం చేసిన ఎమ్మెల్యే కేపీవీ



కొంపల్లి, మేజర్‌న్యూస్ః దళితుల అభ్యున్నతి కోసం చేస్తున్న కృషికి గాను తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం ప్రధానం చేసే “దళితరత్న” అవార్డులకు ఎంపికైన కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు సామాజిక కార్యకర్తలకు గురువారం సాయంత్రం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అవార్డులను ప్రధానం చేశారు. ఈ ప్రధానోత్సవ కార్యక్రమంలో సబ్ డివిజన్ అట్రాసిటీ (పీఓఏ) మానిటరింగ్ కమిటీ మెంబర్ మేకల నాగేష్, దళితరత్న అవార్డుల గ్రహీతలు డప్పు రామస్వామి, జోగు వెంకట్, బండ మహేందర్, అమృతయ్య, యు.అబ్రహం, కె.నాగులు, ఉప్పలయ్య, యేసు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల పఠన మందిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే యెన్నం



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే యెన్నం సొంత నిధులతో, జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ ఆర్టీసీ బస్‌స్టేషన్ ప్రాంగణంలో ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన నూతన పఠన మందిరాన్ని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. పఠన మందిరంలో ప్రస్తుతం ఉన్న పుస్తకాలను, అలాగే మౌలిక వసతులు గురించి గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను అడిగి తెలుసుకున్నారు. పాఠకులకు అవసరమైన అన్ని రకాల పేపర్స్ తో పాటుగా మంచి బుక్స్ ఏర్పాటు చేయాలని, అలాగే ఇక్కడ అవసరమైన అన్ని వసతులను వెంటనే ఏర్పాటు చేయాలని, పఠన మందిరంలో ఎసి ఏర్పాటు చేయాలని గ్రంథాలయ చైర్మన్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, నర్సింహా తదితరులు పాల్గొన్నారు .

## మెరుగైన వైద్యం కోసమే సీఎం సహాయనిది : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మెరుగైన వైద్యం కోసమే సీఎం సహాయనిధి ఉందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే చొరవతో 19 లక్షల 50 వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులు మంజూరయ్యాయి, శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్వకుర్తి మండలం, పట్టణానికి చెందిన సీఎం సహాయ నిధి లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా ఉందన్నారు. పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ కుమార్, అశోక్ రెడ్డి, సురేందర్ రెడ్డి, లింగారెడ్డి, భూపాల్ రెడ్డి, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## పశ్చిమ బెంగాల్‌లో హిందువులపై దాడినీ ఖండిస్తూ నేడు ర్యాలీ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:.** పశ్చిమ బెంగాల్ లో హిందువులపై దాడినీ ఖండిస్తూ నేడు ఉదయం మెయిన్ చౌక్ నుంచి ఉదయం 9.30 గంటలకు కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ వీ హెచ్ పీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాంబాబు ప్రకటనలో పేర్కొన్నారు. వక్ బిల్లును స్వాగతిస్తూ... పశ్చిమ బెంగాల్లో హిందువుల పై దాడిని ఖండిస్తూ జరిగే ఈ నిరసన ర్యాలీకి అన్ని కార్మిక సంఘాల నాయకులు హిందూ బంధువులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. నిరసన ర్యాలీ అనంతరం కలెక్టర్కు వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని వినతిపత్రం రాష్ట్రపతికి చేరేలా కృషి చేద్దామన్నారు.

## మున్ననూరులో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలో మున్నూరు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి గ్రామ అధ్యక్షుడు ధీరుమల్లు యాదవ్ లు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆర్ సత్తన్న ఏ స్వామి కె చంద్రయ్య ఉద్దాలు రాములు గోవర్ధన్ రెడ్డి రాజేశ్వర్ రెడ్డి రాములు చిన్న నరసింహ రాజు నవీన్ అమరేందర్ గౌడ్ గట్టు స్వామి చంద్రయ్య మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# నరేంద్రమోదీని విమర్శించే స్థాయి నీది కాదు

### - ప్రపంచ దేశాలు నరేంద్రమోదీని మెచ్చు కుంటున్నారు - బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు



**గద్వాల మేజర్ న్యూస్:** పట్టణంలోని డికె.బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ ఈ డి కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమంలో అద్దంకి దయాకర్ కనీసం దేశ ప్రధాని అన్న గౌరవం కూడా లేకుండా శాంతి భద్రతలు పాటించకుండా నరేంద్ర మోడీ పై నోటికొచ్చినట్లు మాట్లాడటం దారుణమన్నారు. మనీ లాండరింగ్ కేసులో ఈడి సంస్థలు దర్యాప్తులో, ఇరుక్కున్న రాహుల్ గాంధీ,సోనియా గాంధీల కుంభకోణం ఎక్కడ బయటపడుతుందోనని, ఇలాంటి ఆందోళనలు చేస్తున్నారన్నారు. త్వరలోనే ఈ కాంగ్రెస్ పార్టీ బాగోతం బయటపడుతుందన్నారు, పేపర్ల లో పేరు కోసం, పబ్లిసిటీ కోసం అద్దంకి దయాకర్ మొరుగుతున్నడని పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. గతంలో కూడా అద్దంకి దయాకర్ పాకిస్తానీ ప్రేమిస్తా అంటూ మత విద్వేషాలు కూడా రెచ్చగొడుతున్నాడని, దేశ ప్రధానిని దూషిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తున్న అద్దంకి దయాకర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మాలిక్ ఇసాక్, గద్వాల మండల అధ్యక్షుడు చేను గోని పల్లి శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## ఢిల్లీ వరల్డ్ స్కూల్ ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటున్న పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

### - పివైయల్ ప్రగతిశీల యువజన సంగం జిల్లా అధ్యక్షులు. బీరెల్లి దానయ్య



**గద్వాల మేజర్ న్యూస్:** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో పివైఎల్ జిల్లా అధ్యక్షులు. బీరెల్లి దానయ్య మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో 2025 -2026 నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటున్నరు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే విద్యార్థుల ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటూ ఒక్కొక్క విద్యార్థి నుంచి లక్ష రూపాయల నుంచి 1,50,000 వరకు స్కూల్ ఫీజులను వసూలు చేస్తున్నటువంటి ఢిల్లీ వరల్డ్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, ఈవినింగ్ స్నాక్స్, అంటూ వేలకువేలరూపాయలు తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్న యాజమాన్యం అని అన్నారు. అలాగే జిల్లా కేంద్రంలో మండల కేంద్రంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రచారం చేసుకుంటున్నా ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి. జమ్మిచెడు కార్తిక్, కోళ్ల అంజి, రామకృష్ణ, పౌల్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# పీడిత వర్గాల విముక్తిదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కర్తగా సామాజిక ఉద్యమల పితామహుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఈనెల 23న వనపర్తి జిల్లా పర్యటన గోపన్ పేట మరియు ఆత్మకూరు పట్టణానికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణలకు మందకృష్ణ మాదిగ రాక కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు వనపర్తి జిల్లా లోని మదనాపురం మండలం గోపన్ పేట గ్రామంలో ఈనెల 23న మధ్యాహ్నం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహవిష్కరణ మహోత్సవ ఆహ్వాన పత్రిక పోస్టర్ విడుదల చేసిన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల వనపర్తి జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల ముందు ఆవిష్కరించడం జరిగింది. ఈ విగ్రహావిష్కరణ కు,ముఖ్యఅతిథిగా విగ్రహావిష్కరణ కర్తగా వృద్ధుల వితంతువుల ఆశాజ్యోతి వికలాంగుల ఆత్మబంధువు మాదిగల మహాత్ముడు , ఎస్సీ వర్గీకరణ సాధకుడు ఆరోగ్యశ్రీ స్ఫూర్తిదాత సామాజిక ఉద్యమాల పితామహుడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందాకృష్ణ మాదిగ పాల్గొంటున్నారు కావున వనపర్తి జిల్లా లోని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు దళిత సంఘం నాయకులు జర్నలిస్టులు, కళాకారులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు అంబేద్కర్ వాదులు కులసంఘాల నాయకులు మరియు ప్రజా సంఘాలు అందరికీ ఆహ్వానం పలుకుతూ పిలుపునిస్తున్నాము. ఈ కార్యక్రమంలో గంధం గట్టయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అనుబంధ సంఘాల సమన్వయకర్త గద్వాల కృష్ణ మాదిగ,ఎం ఈ ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు గంధం నాగరాజు మాదిగ,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటర్ సభ్యులు రాజారాం ప్రకాష్, ప్రజావాగ్గేయకారుడు గోవింద్, కుల సమానతల నిర్మూలన పోరాట సమితి వనపర్తి జిల్లా కన్వీనర్ అంబేద్కర్ విగ్ర ఆవిష్కరణ నిర్వాహకులుచిన్న వెంకటేష్ మాదిగ, శ్రీరాములు, ఆంజనేయులు, కొండన్న,గంధం లక్ష్మయ్య,వి హెచ్ పి ఎస్ నాయకులు శ్రీనివాసులు,వి హెచ్ పి ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకోవాలి



**కోస్గి మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ బిల్ రద్దుచేయాలని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్థానిక ముస్లిం సంఘాల నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వనికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వక్ఫ్ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పట్టణంలోని తంజిం మసాజిద్ కమిటీ ఆధ్వర్యంలో మదీనా మసీద్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం తహశీల్దార్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో కమిటి అధ్యక్షులు జహీర్ పాషా, సయ్యద్ పాషా, అబ్దుల్ కరీం, కాంగ్రెస్ నాయకులు అసిఫ్, ఇద్రీస్, నవాజ్, ఇమ్రాన్, పట్టణ యువకులు పెద్దలు పాల్గొన్నారు


**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :**
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్

**గద్వాల జిల్లా :**
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్

**నారాయణపేట జిల్లా :** ఊట్కూర్

**వనపర్తి జిల్లా :** వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం

**నాగర్‌కర్నూల్ జిల్లా :**
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
**8008622757**